# షో విండో ఎక్స్‌ప్రెస్

## బొమ్మదేవర నాగకుమారి.....

ఏవడుం ఏర్పడే వయస్సు—

పాలుగారే పసిడి బుగ్గలు... అపుడపుడు ఎర్రబడే చెక్కిళ్ళు అవుతున్నాయ్!

బంగారు బాల్యం వెళ్ళిపోవటం తెలీని రమ్య!

'అమ్మతో చెప్పేయాలా సంగతి'— అనుకుంటూ రష్టలెవ్‌గా డ్యాన్స్ క్లాస్ నుంచి ఇంటికొచ్చింది.

ఆ అమ్మాయి ఇంటికొచ్చేసరికి జానకి ఎవరో దూరపు బంధువుల్తో మాట్లాడ్తోంది.

వాళ్ళు వెళ్ళేదాకా రమ్య ఇబ్బందిగా అటూ ఇటూ తిరిగింది.

తల్లి ఒంటరిగా దొరగ్గానే వెనక చేరింది.

"మమ్మీ—"

"వూ—" వంట మొదలెట్టబోతోంది ఆవిడ.

"మమ్మీ—" తల్లి సరిగ్గా వినట్లేదని మళ్ళీ పిలిచింది.

చిట్టితల్లి?

నెమ్మదిగా కూతురి మెడ క్రిందుగా — ఒకసారి చూసి...

ఆవిడలో తల్లి మనసు ద్రవించింది.

పసివాడని కసిమొగ్గ...

ఆ దుర్మార్గుడికి మనసెలా వచ్చిందీ?

ఆవిడ తల విదిలించి — కాఠిన్యాన్ని తెచ్చిపెట్టుకుని — 'నీకు బుద్ధి లేదు — నేను ముందే చెప్పాను — ఈ డ్యాన్సులూ — ఈ తద్దినాలూ వొద్దని...''

తల్లి ఆపకుండా అలా ఎందుకు తిడుతోందో రమ్యకి ఎంతకీ అర్థం కాలేదు.

డ్యాన్స్ మాన్పించేస్తే — రమ్య మనస్సు ఆక్రోశించింది — ఇందులో నా తప్పేవిటీ — నేనేం చేశామా అని.

* * *

**సంతోష్ — రమ్యకన్నా సీనియర్ — చాలా రోజులుగా ఆమెని వేధిస్తోన్నాడు. ఆమె సహిస్తూ వస్తోంది. అతను అన్‌డ్యూ ఎడ్వాంటేజి తీసుకున్నాడు. క్లాస్ కెడ్తుంటే ఆమె చెయ్యి పట్టుకున్నాడు. ఆమెలో ఆవేశం పెల్లుబికింది.**

"ప్ఫ్! నాన్చబాకు— చెప్పు! ఏవిటి సంగతి—"

ఏది చెప్పాచ్చో — ఏది చెప్పకూడదో తెలీని వయస్సు!

అన్నీ చెప్పేసి — 'సొలేస్' కోసం తలొంచుకుని నిలబడిపోయే వయస్సు!

"మరేమో — ఆ డ్యాన్స్ సర్ లేరా? ఆయన నాకు స్టెప్స్ వేయటం రాలేదని — లాస్ట్‌లో వుండి ప్రాక్టీస్ వేయమన్నారు.

చేస్తుంటే — నన్నేమో — వెరీగుడ్ అని ఇలా దగ్గరికి — తీసుకుని గట్టిగా ముద్దు పెట్టుకున్నారు.

నాకు భయమేసింది.

నువ్వు చెప్పావ్ కదా — డాడీ తప్ప నన్నెవరూ మగాళ్ళు అల్లా ముద్దు పెట్టుకోగూడదని...'' ఆ అమ్మాయి చెబ్తోనే వుంది.

ఆవిడ చేస్తోన్న పనిని ఆపేసి, విస్తుపోతూ కూతురి ముఖంలోకి చూసింది.

మగాళ్ళు గుర్తించేంత పెద్దదయిపోయిందా తన రావటం — రావటమే దూకుడుగా వచ్చింది రమ్య!

"మమ్మీ — మమ్మీ—'' కావాలని నేలకేసి కాళ్ళని కొట్టి నడుస్తూ పిలిచింది.

"ఏవైందీ?'' ఆవిడ కంగారుగా ముందు గదిలోకి వచ్చింది.

"జన్మలో మళ్ళీ ఎపుడూ నన్ను కరెంట్ బిల్లు కట్టటానికి పంపించబాకు — నే వెళ్ళనంతే —'' విసురుగా చేతిలో వున్న కాగితాల్నీ — పర్స్‌నీ టీపాయ్ మీదికి విసిరేసింది.

"ఏవైందో చెప్పు — ఏవిటా అదిరిపాటు?'' ఆవిడ కొద్దిగా కోపంగా అడిగింది.

"డర్టీ రాస్కెల్! వూరికే నా వైపు చూస్తాడు...''

పూర్తిగా ఎలా చెప్పాలో అర్థం కావట్లేదు.

ఆమెకి తలుచుకుంటే చిరాకు—

గుర్తు తెచ్చుకుంటే కంపరం — కానీ ఆవిడకింకేదో స్ఫురించింది.

"నీకు సిగ్గుంటే ఎవడూ నీవైపు చూడడు.

తాడిచెట్టల్లే ఎదుగుతున్నావ్—

అయినా ఇంగితజ్ఞానం లేదు—'' ఆవిడ గంయ్యిమంది.

ఆవిడ ఎదక్కుండా వుండే మందేదయినా కనుక్కోబడ్డ తర్వాత ఈ తల్లులంతా ఆడపిల్లల్ని కంటే బావుణ్ణు—

ఆవిడ బాధ ఆవిడది!

అరచేతులడ్డం పెట్టయినా దీపకళికలాటి కూతుర్ని కాపాడుకోవాలన్న తపన!

"... మళ్ళీ ఎపుడయినా ఇలాటి డ్రెస్సులు వేసుకుని బయటికెళ్ళేవంటే కాళ్ళిరగ్గొడతాను'' — అల్టిమేటుమ్ ఇచ్చేసింది.

రమ్య కప్పటికే ఇన్సల్ట్‌గా వుంది.

అర్థం చేసుకుని గుండెల్లో దాచుకుంటుందనుకున్న తల్లే అలా మాట్లాడేసరికి ఆ పిల్ల కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్.

నీళ్ళు నింపిన కళ్ళతో 'గీతాంజలి' డ్రెస్‌వైపు చూసుకుంది. వయసు రావడం తన తప్పా?

మిడ్డీ అంచుమీదున్న స్క్వేర్ మిర్రర్‌లో ఆమె ప్రతిబింబం మసక మసగ్గా కన్పించింది.

పధ్నాలుగేళ్ళపుడు కాకపోతే — మమ్మీ... నలభై నాలుగేళ్లొచ్చాక నేను మిడ్డీ వేసుకుంటే బావుంటానా.. అని ఆమె కన్నీటికి మాటలొస్తే అడిగేది.

* * *

రమ్య కిపుడిపుడే లోకం తెలుస్తోంది మగలోకం!

మగాడన్నవాడు కనబడితే చాలు—

నో ఏజ్ బార్!

పెళ్ళయినా — కాకపోయినా — నో డిఫరెన్స్!

తను కళ్ళెత్తి చూస్తే చాలు—

ఒళ్ళంతా తడిమే చూపులు—

మగాడి కళ్ళే చేతులవుతా... తన ప్రైవేట్ పార్ట్సన్నిటినీ తడిమేస్తాయ్!

ఒక చోటని లేదు—

బస్సుల్లో... బస్టాండుల్లో... సినిమా థియేటర్లలో... హోటళ్ళలో... ప్రతి పబ్లిక్ ప్లేసులోనూ—

అంతే కాదు...

రోడ్డు మీద తన మానాన తనెడ్తుంటే కూడా వెనక నుంచి వెహికిల్స్ తాలూకు అనవసరమయిన హారన్ల మోతలు—

ముందులో — కంగారుగా — 'రోడ్డు కడ్డంగా వున్నానా'— 'వాళ్ళ దారి మధ్యలో వున్నానా' అని తల తిప్పి చూసేది!

వెహికిల్ డ్రయివర్స్ విజయగర్వంగా నవ్వుతుంటే రానాను ఆమె కర్థమవ్వసాగింది—

కావాలని — కావాలని — తన ఎటెన్షన్ వాళ్ళవైపు తిప్పుకోవాలనీ—

ఈ మధ్య కర్ణభేరి పగిలిపోయినా సరే తల తిప్పకూడదని నిర్ణయించుకుంది.

ఏ మగాడయినా పలకరిస్తే — క్యాజువల్‌గా సమాధానం చెప్పటం కూడా పొరపాటేనని ఆమెకి అనుభవపూర్వకంగా అర్థమవుతోంది.

పొరపాట్నో — గ్రహపాట్నో — ఒకసారి మాట్లాడి



తే చాలు – ఛాతీ విరుచుకుని – కాలరెగరేసుకుని ... పళ్ళికిలించి – ప్రొసీడవుతూ–

ఆమెకి చాలా అసహ్యమేస్తోంది.

భరించలేనంత అసహ్యం!

మగాళ్ళంతా మావులుగా – మనుషులుగా బిహేవ్ చేస్తే బావుణ్ణు కదాన్న ఆవేదన!

వూహు! ఛస్తే అలా చేయరు!

ఆడదాన్ని చూస్తే చాలు – అదేవిటో ఒకటే వికారం!

ఒక కన్ను చిన్నదయిపోతుంది.

ఎక్కడికెళ్ళినా మగాడనేవాడు ఎవడో ఒకడు వుంటాడు – ఎంతకని అతగాడ్ని ఎవాయిడ్ చేయగలదూ?

చూపులు – చూపులు –

ఆమెకేం చేయాలో – ఈ బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావట్లేదు.

'ఎవరు అర్థం చేసుకుంటారు–

అమ్మతో చెప్పాలన్పించట్లేదు – మరీ చాదస్తం!'

ఏజ్ గ్యాప్ – ఆమెకలా అన్పించింది.

ఒకరోజున పెద్దమ్మ కూతురు ప్రతిమ వచ్చింది. ఆ అమ్మాయి బియ్యే చదివింది. ఈ మధ్యనే పెళ్ళయ్యింది

ప్రతిమతో రమ్య చనువుగా వుంటుంది.

నాలుగయిదేళ్ళ వయస్సు తేడాని ఇద్దరూ మర్చిపోతారు.

• రాత్రిపూట భోజనాలయ్యాక మేడమీద పక్కలేసుకున్నారు. వెన్నెల్లో కబుర్లు చెప్పుకుంటూ పడుకోవాలని!

రమ్య తన సమస్యని చెప్పింది – ఓపిగ్గా విన్న ప్రతిమ అడిగింది – ప్రశాంతంగా!

"నువ్వు వాళ్ళ వైపెందుకు చూస్తావ్?"

"నేను చూట్టమేమిటీ?" విసుగ్గా అడిగింది – అర్థంగాక.

"మరి నువ్వు చూడందే వాళ్ళు నీ వైపు చూస్తున్నారని నీకెలా తెల్సు?"

"నీకేమయినా దివ్యదృష్టి వుందా?" తిరుగులేని ప్రశ్న!

"అ...క్కా!" ఆ లాజిక్‌కి రమ్య నోటి నుంచి మాట బయటికి రాలేదు. అంతగా నివ్వెరపోయింది.

"ఇలా నాకు చెప్పినట్టే – ఏ మగాడికయినా చెప్పి అడిగితే ఏవంటాడో తెల్సా?

తనే నా వైపు చూసింది – యద్భావం తద్భవతీ తనకే ఆ వుద్దేశం వుందేమో – ఐ కాంట్

హెల్పెట్ – అని భుజాలెగరేస్తాడు''

అక్కా – అక్కా – రమ్య మనసు మూగగా పిలిచింది.

మగాడు తనని తినేసేలా చూట్టం తనకి స్పష్టంగా తెల్సు!

ఆ ఇబ్బందినీ – ఆ బాధనీ – ఎలా విడమరిచి చెప్పేదీ? – ఆమె మనసు రెపరెప కొట్టుకుంది.

నా బాధకి భాష దొరకటంలేదు.

నా ప్లేస్‌లో వుండి ఫీలయితే తప్ప అర్థం కాదెవ్వరికీ!

''అయినా రమ్యా!

నువ్వు కాస్త తలొంచుకు నడవటం నేర్చుకోవాలి.

ప్రతి దానికీ ఫీలవ్వకూడదు.

కొన్ని కొన్నిటిని చూసీ చూడనట్టుగా పోనివ్వాలి.

నీ మానాన నువ్వు తలొంచుకు వెళ్ళు...''

రమ్య బాధ – నిజానికి ఒకప్పటి తన బాధే అయినా ప్రతిమ పెద్దరికాన్ని ఆపాదించుకుని కన్సోల్ చేసింది.

రమ్య మనసులోనే చెవులు మూసుకుంది – ఎందుకంటే ఆమెకి తన మానాన తను వెడ్తుంటే మ్రోగే హారన్లు – వెకిలి కామెంట్స్ – స్టీరియో ఫోనిక్ సౌండ్‌తో రొద పెడ్తూ విన్పించసాగేయ్!

అక్కకేమన్నా పిచ్చా ఏమిటీ?

అమ్మే అనుకుంటే అమ్మకి అమ్మమ్మలా మాట్లాడ్తోంది.

వాళ్ళు చూస్తున్నట్టు నీకెలా తెల్సూ అంటుందేవిటీ – ముళ్ళు గుచ్చుకుంటుంటే – తెలీకుండా ఎలా వుంటుంది?

అంతా తన తప్పే అంటుంది.

మగ ఇడియట్స్!

చూపుల్తోటే వ్యభిచరించే మేల్ ప్రాస్టిట్యూట్స్!

తనని వెంటాడే చూపులన్నిటి తాలూకు కళ్ళు పీకేయాలన్నంత ఆవేశం వచ్చింది రమ్యకి ఆ రాత్రి!

* * *

రమ్య డిగ్రీ ఫస్ట్‌ఇయర్‌లోకి వచ్చింది.

అయినా ఆమెలో అనవసరమైన అమాయకత్వం!

అవసరాన్ని మించిన మంచితనం!

అన్నిటికీ తోడు అందమైన ఆడతనం!

ఇప్పుడిప్పుడే ఆవేశం తగ్గుతోంది.

ఆలోచించటం నేర్చుకుంటోంది.

మొదటి ప్రేమలేఖ వచ్చినరోజున అప్‌సెట్టయిపోయింది – అడిగాడు కదాని నోట్స్ ఇస్తే – అందులో లవ్‌లెటర్నుంచి ఇచ్చాడా ప్రబుద్ధుడు!

క్లాస్‌లో అంతమంది వుండగా తననే నోట్స్ అడిగి తీసుకుంది – ఇందుకేనా అన్పించింది.

అది మొదలు ఆమె వూహించటం – ముందుగా వూహించటం – జరిగిపోయినదాన్ని గురించి ఆలోచించటం నేర్చుకుంది.

ఎందుకు... ఎందుకు?

ఈ మగాళ్ళంతా ఎందుకిలా చేస్తారూ?

ఆమెకి సడన్‌గా ఒక అనుమానమొచ్చింది – ఈ బాధంతా ప్రపంచంలో తనకొక్కదానికేనా?

ఏ ఆడపిల్లకీ ఇలాటి బాధలేదా?

ఆమె తన క్లోజ్ ఫ్రెండ్ సరళను అడిగింది – అదే సంగతి –

ఆ సరళ కాస్త ఓపెన్‌గా మాట్లాడి వుంటే బావుండేది.

–రమ్య ప్రపంచాన్ని కాస్త బాగా అర్థం చేసుకునేది.

కానీ సరళ పక్కా హిపోక్రాట్-

భుజాలు ష్రగ్ చేసి – రమ్యవైపు అదోలా – అవుడే రమ్యకేదో అవకూడనిది అయిపోయినట్టే చూసి అంది.

''ఏమో బాబు!

నాకయితే ఎపుడూ అలా జరగలేదు.

అయినా మనలో కూడా వుంటుంది.

ఏం! వాళ్ళకి మాత్రం అక్కలూ, చెల్లెళ్ళూ వుండరా?

వూరికే మన జోలికెందుకొస్తారు.

ఏదో ప్రొవోకేషన్ – రెస్పాన్సూ లేకపోతే – వాళ్ళేమీ అలా చెయ్యరు...'' తేల్చేసింది.

రమ్య కుంచించుకుపోయింది.

''నీకు తెల్సు కదా – నేనెలాటిదాన్నో...'' గొంతు జీరపోయింది. – స్నేహితురాలే అలా బ్లేమ్ చేసేసరికి.

''ఐ థింక్ – ఆడాళ్ళకీ – ఆడాళ్ళకీ ఆ డిఫరెన్స్ తెలీదు.

ఆ యాంగిలేదో మగాళ్ళకే తెలుస్తుంది.

సమ్‌థింగ్ మస్ట్ బి రాంగ్ విత్ యు...'' రమ్యలోనే ఏదో పెద్ద లోపమున్నట్టు చేసేసింది.

రమ్య ముఖం తెల్లగా పాలిపోయింది.

''అంతా వాడే తప్పంటావా?'' అడగలేక – అడగలేక అడిగింది.

''సారీ టు సే – నువ్వప్పలు 'ఈజీలీ ఎప్రోచబుల్' అన్నట్లు వుంటావ్... అందుకే'' – గొప్పగా ఎనలయిజ్ చేసేసింది.

''ఐ నెవర్ మెంట్ ఎనీథింగ్ లైక్ దట్''– తన ఆనెస్టీని ఎలా నిరూపించుకోవాలో అర్థంగాక ఆమె కళ్ళల్లో స్వచ్ఛమైన కన్నీళ్ళు తిరిగాయ్.

''అలా అని చెప్తే అయిపోతుందా?'' సరళ ప్యూరిటన్‌లా అడిగింది.


ఆ ఒక్క ప్రశ్నకి రమ్య తీవ్రంగా రియాక్టయ్యింది.

ఒకలాటి ఆత్మన్యూనతాభావం!

ముకుళించుపోయింది.

మానసికంగా సున్నాలా తనలో తానే చుట్టుకుపోయింది.

తన ప్రమేయమూ, ప్రోత్సాహమూ ఏవీ లేకుండా



అంకితం

''మొన్నామధ్య వీక్లీకో కథ పంపానన్నావ్? ఎవరికి అంకితమిచ్చావ్‌రా?''

''నేనివ్వటం కాదు. ఎడిటర్ గారే ఇచ్చారు.''

''ఎవరికి?''

''చెత్త బుట్టకి''

–'శ్రీ' (కొత్తగూడెం)



క్రేజీ

...ఖర్చు చేసారన్న సంగతి తెలిసిన వారంతా ఆశ్చర్యపడుతున్నారు.

అమెరికన్ యాడ్ ఫిలింస్‌కి ధీటుగా ఇండియన్స్ కూడా తియ్యగలరూ అనే ఛాలెంజ్‌తో దీన్ని రూపొందించారట విదువినోద్ చోప్రా.

సినీస్టార్ జూహీచావ్లా, పాప్‌స్టార్ రెమో ఫెర్నాండెజ్‌తోపాటు యాడ్‌లోనూ పాల్గొనడానికి 1 వేయిమందివరకూ యువతీ యువకులు కావాల్సొస్తే బొంబాయి కాలేజీల్లోని స్టూడెంట్స్‌ని రప్పించారట వినోద్‌చోప్రా.

పెప్సీ యాడ్ ఫిలిం కోసం 40 లక్షలు

బి. పద్మజ





బాధ

పెళ్ళాన్ని ఓదారుస్తూ అన్నాడు.

"పోలీసులు నన్ను లాకప్‌లో వేసినా రేపేపాటికల్లా తిరిగొస్తాగా ఏడ్వకు కాంతం—"

"అందుకేనండీ... నాకెంతో బాధగావుంది" ముక్కు చీదుతూ అంది.

—ఎస్.రవి (సత్తుపల్లి)

జరుగుతోన్న టార్చర్ని — అంతా తన చేతులారా చేసుకున్నదే అంటున్నారందరూ!

రోజుల తరబడి ఫీలయ్యిందామె!

తొందర్లో జరిగిందా సంఘటన—

సంతోష్ — రమ్యకన్నా సీనియర్ — చాలా రోజులుగా ఆమెని వేధిస్తోన్నాడు.

ఆమె సహిస్తూ వస్తోంది.

అతను అన్‌డ్యూ ఎడ్వాంటేజి తీసుకున్నాడు.

ఆమె ల్యాబ్ నుంచి క్లాస్‌కెడ్తుంటే ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

ఆమెలో ఆవేశం పెల్లుబికింది.

సహనం హద్దులు దాటింది.

ఈడ్చి పెట్టి బలంగా అతడ్ని చెంప మీద కొట్టింది.

జన్మకు సరిపోయినంత షాక్ తిన్నాడతను.

ఆ మోత అందరి గుండెల్లోనూ మారుమోగింది

అంతటితో వూరుకోలేదామె.

వెళ్ళి ప్రిన్సిపాల్‌కి రిపోర్టిచ్చింది.

ఆయన సంతోష్‌ని సస్పెండ్ చేశారు.

ఆ గొడవ అక్కడితో అయిపోలేదు.

ఆమెని పిలిచి ప్రిన్సిపాల్ — మారల్ సైన్స్ క్లాస్ తీసుకున్నారు. ఆమె అసహనంగానే వింది — ఆయన మాట్లాడిన ప్రతి మాటలోనూ ఆమెనే తప్పుబడ్తోన్న 'వాయిస్' వుంది మరి!

భరించక తప్పలేదు.

అసలు గొడవంతా తర్వాత మొదలయ్యింది.

ఒకబ్బాయ్ అలా ఆమెని అల్లరి పెట్టాడని తెలీని వాళ్ళక్కూడా సంగతి తెల్సిపోయింది — కాదు తెల్సేలా ఆమే చేసుకుంది.

చిత్రంగా ఆ అబ్బాయిపట్ల హీరోవర్షిప్—

ఆ అమ్మాయి పట్ల అదో తేలికభావం—

తాము కూడా ఆ అమ్మాయిని అల్లరి పెట్టచ్చు కదాన్నట్టు చూట్టమే—

ప్రతి ఒక్కళ్ళూ ఏదో ఒక కామెంట్ చేయటమే.— వల్గర్‌గా!

రియల్ 'హెల్' అంటే ఏవిటో అంతా చూపించేసారు.

అన్ని వందల మందిని ఈడ్చిపెట్టి కొట్టి నోర్లు మూయించటానికి ఆమె దుర్గామాత కాదు!

గొడవని మరింత పెద్ద ఇష్యూ చేసుకున్నానా — భగవంతుడా అని ఆమె కుమిలిపోని క్షణం లేదు.

* * *

ఈ మధ్యన రమ్య చాలా నేర్చుకుంది.

తలొంచుకు నడవటం — కుదించుకుని ఒద్దికగా వుంటం — టయానికి ఇంటికి రావటం—

అవున్మరి — ప్రైవాటిల్లో ఏ ఒక్కటి అటూ ఇటూ అయినా ఆమె తప్పే కదా!

అన్నిటికన్నా ముఖ్యంగా స్కిన్—థిక్ —ఎక్స్ట్రా థిక్ అయ్యింది.

డ్యాష్ ఇచ్చినట్టు చేసి తాకినా — ప్రక్కనే మీద నిలబడినట్టే 'లీన్' అవుతూ మగాళ్ళు నిలబడ్డా ఆమె ఎవ్వర్నీ ఏమీ అనదు.

అసలెక్కడికయినా వెళ్ళాలంటే — ఎవర్నయినా 'తోడు' తీసుకువెడ్తుంది.

రమ్య అంతగా ఇంప్రూవ్ అయ్యింది.

అయినా ఆ రోజు ఆ దుర్ఘటన జరిగింది.

ఎలాగంటే—

ఒక జాబ్‌కి ఇంటర్వ్యూ కోసం ఆమె మద్రాస్ వెళ్ళాల్సి వచ్చింది. వుద్యోగం ఇక్కడే—

తోడు వెళ్ళటానికి తండ్రి వూళ్ళో లేరు.

మామూలుగా ఏ స్నేహితురాలి పెళ్ళికో — ఇంకెందుకో అయితే జానకి సుతారామూ ఒప్పుకునేది కాదు.

ఒకవిధంగా చెప్పాలంటే ఇపుడయినా రమ్య ఆవిడ్ని బతిమాలి ఒప్పించిందనే చెప్పాలి.

ఏం ఫర్లేదు. ఇలా వెళ్ళిపోయి — అలా వచ్చేస్తానూ — అంది. చివరికి ఆవిడ ఒప్పుకుంది.

తీరా స్టేషన్‌కి వెడితే ట్రెయిన్ రెండు గంటలు లేట్ — ఆ సంగతి ముందే తెలియలేదు.

అరగంటల వారీగా రెండు గంటలయ్యాయ్.

రిజర్వేషన్ లేదు.

లేడీస్ కంపార్ట్‌మెంట్ కాదు.

కాస్త ఖాళీగా కన్పించిన కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కేసింది.

ఒక సీట్ మొత్తాన్ని ఒక కుటుంబం ఆక్రమించేసుకుంది.

భార్యదంతా అదరగండంలా వుంది.

ఆవిడ పడుకుంది — సగం సీట్లో — మిగిలిన చోట్లో ఇద్దరు పిల్లలూ, భర్త సర్దుక్కూర్చున్నారు. వాళ్ళ ప్రక్కన ఓ యువకుడు.

ఎదురు సీట్లో వృద్ధ దంపతులు—

ప్రసవించిన కూతుర్నీ తీసుకుని — అల్లుడి దగ్గరికి కాబోలు ఒక తండ్రి తీసుకెళ్తున్నట్టున్నాడు.

ఇద్దరు స్త్రీలు — యాభై పైబడ్డవాళ్ళు! వాళ్ల ప్రక్కగా కూర్చుని — రమ్య ట్రెయిన్ కదలగానే 'ఫెమినా' తీసింది.

కాసేపు చదివింది.

ట్రెయిన్ ఏదో స్టేషన్‌లో ఆగింది.


రమ్య పుస్తకం మూసేసి — కిటికీలోంచి బయటికి చూస్తూ కూర్చుంది.

కాఫీ, టీలమ్మేవాళ్ళని — బిస్కెట్లూ — పల్లీలు అమ్మేవాళ్ళని—

ఒకరకమైన హడావిడిని... చూస్తోంది సరదాగా!

వున్నట్టుండి — కంపార్ట్‌మెంట్ బయటికంటే లోపల హడావిడి ఎక్కువైంది.

రమ్య వులికిపాటుతోపాటుగా ట్రెయిన్ స్టార్టయ్యింది.






మెరిట్స్

కియోకార్పిన్ ఆయిల్ మోడల్ సుజా

తా మెహతా సినిమా నటి కూడా.

ప్రతిఘాత్ లాంటి హిట్ చిత్రంలో నటించినా రావలసినంత గుర్తింపు రాలేదనే చెప్పాలి.

ఎందుకనీ అంటే—

"నిజానికి నాకు అందం వుంది. నేనంటం కాదు. అంతా అంటారు. టాలెంట్ కూడా వుంది. కానీ ఇవేవీ నన్ను పైకి తీసుకురాలేవువ. ఆ మెరిట్స్ పనికిరావు" అంటోంది.

మరెలా అయితే పైకొస్తారో చెప్పలేదు సుజాత!

—ఆర్లెల్

ఆమె తల త్రిప్పి చూసేసరికి కంపార్ట్‌మెంట్‌లోకి అదనంగా వచ్చిన ముగ్గురు ఆగంతకులు కన్పించారు.

రమ్య తమవైపు చూట్టంతో అందులో ఒకతను కన్ను గీటాడు.

రమ్య చటుక్కున తలదించుకుంది.

దాదాపుగా రమ్యని తాకుతున్నట్టుగానే నిలబడ్డారు.

రమ్యకి అటు ప్రక్కగా కూర్చున్న స్త్రీలు కొద్దిగా జరిగారు. రమ్య కూడా—

సుపారి నముల్తూ— సిగరెట్లు తాగుతున్నారు — వాళ్ళంతా.

రమ్య కొంగుని — కుడిభుజమ్మీదున్న కొంగుని మరింత లాక్కుంది.

ఆ మాత్రం రెస్పాన్స్ చాలన్నట్టుగా వాళ్ళల్లో ఒకతను సిగరెట్ పొగ ఆమె మీదికే వదిలాడు.

ఆమె ఎదురుగా సీట్లో కూర్చున్న చిన్నపిల్లలిద్దరూ పల్లీలు తింటున్నారు.

ఆ పల్లీలున్న కాగితంలో ఆ రోజు నాన్ స్మోకింగ్ డే అమంది... పబ్లిక్ స్థలాల్లో స్మోకింగ్‌ని పూర్తిగా నిషేధించారు.

రమ్య తల తిప్పుకుంది.

ఆమె ఏమీ అనకపోవటం వాళ్ళకి మరింత వుత్సాహంగా వుంది. వక్కపొడి తాలూకు రేపర్ని ఆమె మీదికి విసిరేసాడు ఇంకొకతను. అది ఆమె భుజాన్ని తగిలి ఒళ్ళో పడింది.

ఆమె కంపరంగా దాన్ని తీసి — కిటికీలోంచి బయటికి పడేసింది.

వాళ్ళు ముగ్గురూ ఫెళ్ళున నవ్వారు.

"ఎక్కడిదాకా?" రమ్యని వుద్దేశించి అడిగాడు ఒకతను.

రమ్య మాట్లాడలేదు.

"భయం లేదులే — మేం తోడొస్తాం! చెప్పు!" వెకిలిగా ఇంకొకతను చెప్పాడు.

మళ్ళీ అంతా గొల్లుమన్నారు.

రైలు పట్టాల మీద వెడ్తోన్న శబ్దం!

"పెళ్ళయ్యిందా?"

"ఏదీ — కొంగుతీసి చూపించు — మంగళసూత్రం వుందో లేదో..." చివరి వాక్యాన్ని అలస్యంగా పలికాడు.

"చ్చా... చ్చా... మొగుడికి తప్పితే ఆవిడ మంగళసూత్రం ఇంకెవ్వరికీ కన్పించదు..." ఒకతను తీర్మానించాడు.

"అయితే మరి నాకూ చేసుకోవాలనుందే... పెళ్ళి.. ఎట్టా మరి?"

రమ్యని ఇరిటేట్ చేస్తున్నారు.

ఎదురుగా సీట్లో వ్యక్తి ముందుకొచ్చి ఏదో అడగబోతుంటే — వాళ్ళావిడ వెనక్కి లాగింది.

"పాపం! ఒక్కత్తివే బయల్దేరినట్టున్నావ్—

రంగంలోకి దిగావా?" ఒకతను మరీ ఫాస్టయిపోయేడు — ఆమె భుజమ్మీద చెయ్యేసాడు.

ఆమె విసిరి కొట్టింది.

ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయ్!

ఇదంతా కొద్దిపాటి సహనంతోనే భరిస్తోన్న ఎదురు సీట్ యువకుడు ఇక లేచాడు.

"స్టాపిట్" అంటూ.

ఆ మాట ఎవరంటారో — ఇదంతా ఆపేద్దామని వాళ్ళంతా ఎదురుచూట్టంలేదు.

అలా ఎవరయినా అడ్డుపెడ్తే — వాళ్ళ దగ్గర సమాధానం సిద్ధంగా వుంది.

ఒకతను మెరిసే చాకుని మెరుపువేగంతో తీసాడు.

పిల్లలిద్దరూ ఏడ్పు లంకించుకున్నారు.

పల్లెటూరి స్త్రీలిద్దరూ లబోదిబోమన్నారు.

"కామోష్! నోరెత్తితే చీరేస్తాబే" — చెప్పాడతను అందరితో కంబైండ్‌గా!

అందరూ మనస్సుల్లోనే వెనక్కి తగ్గారు.

మధ్యవయస్సు స్త్రీలు మాత్రం — పల్లెటూరి స్త్రీలు అవ్వటంవల్ల — న్యాయం మాట్లాడేవాళ్ళు కావటంతో...

"ఆడకూతుర్ని అన్నేయం సేయబోకండి బాబూ—" అన్నారు.

"ఏందే నీల్గుతున్నావ్?

నీ బిడ్డనా ఏందీ—" అంటూ ఆమె మీదకి ఎగిరారు.

ఆ స్త్రీలే అలా ధయిర్యం చేయటంతో ఆ యువకుడు మళ్ళీ లేచాడు.

అతడ్ని ఇక లేవకుండా చేసేడు ఒకతను.

ఆ యువకుడు ఇంగ్లీషు మీడియమ్ స్కూల్స్‌లోనూ మంచి కాలేజీల్లోనూ మర్యాదగా తన మానాన తను చదువుకుని వచ్చాడేమో!

ఈ గూండాయిజమ్ అతనికి తెలీదు.

అతనికి స్పృహ తప్పింది.

"ఎవల్లనా పోజులు దొబ్బితే — ఆల్లకీ ఇదే గతి"— ఒకతను చెప్పాడు.

ఇంకెవ్వరూ కిమ్మన్లేదు.

వాళ్ళు రెచ్చిపోయారు. విజృంభించేసారు.

అసహాయస్థితిలో—

అన్యాయమవ్వబోతోన్న పరిస్థితిలో వున్న ఆడపిల్ల ఎన్ని విధాలుగా ప్రాధేయపడాలో — అన్ని విధాలా



## మాఫీ

"వ్యవసాయానికి లోన్ కావాలన్నావ్ బాగానేవుంది. కానీ తొమ్మిదివేల తొమ్మిదివందల తొంభయి తొమ్మిది రూపాయలు చాలని రాశావే?" బాంక్ మేనేజర్ అడిగాడు వెంకటసామిని.

"పదివేలలోపు రుణాలు మాఫీ అయిపోతాయ్ కద్సార్."

*

## ముఖ్యం

నాయకుణ్ని అడిగాడు కొడుకు

"నాన్నా. మన దేశం అభివృద్ధి చెందాలంటే కృషి ముఖ్యం కదా?'

'కాదు బాబూ. కుర్చీ ముఖ్యం' అలవాటుగా చెప్పాడు.

—వసు (గుంటూరు)



## నాదేశం

ఎన్టీఆర్ సొంతంగా ఓ పత్రిక పెట్టడానికి నిర్ణయించుకున్నారని వినికిడి.

నాదేశం అనే పేరుతో ఈ పత్రికను అతి త్వరలోనే ప్రారంభించాలనుకుంటున్నారట.


టైటిల్‌ని బట్టే చెప్పవచ్చు. ఈ పత్రిక ఏ ఉద్దేశంతో మొదలు పెడుతున్నారో!

మరో విషయం ఏమిటంటే ఈ పత్రికను రెండేళ్ళు మాత్రమే నడపాలనుకుంటున్నారట.

సొంత పత్రిక అదీ కొంతకాలంపాటే అంటే ఏంటి చెప్మా!

పూర్తి వివరాలు త్వరలోనే తెలియవచ్చు.

—బి. పద్మజ





దిగులు

"ఎం(టా? దిగులుగా కూర్చున్నావ్?"

"ఏం లేదురా. మావిడ చీటికి మాటికి పుట్టింటికెళ్తుంది. జీతమంతా ఆవిడ (ప్రయాణం ఖర్చులకే సరిపోతోంది—"

"ఓస్. అంతేనా? ఆవిడ పుట్టింటినుంచి రెండువందల కిలోమీటర్ల దూరంలో (ట్రాన్స్ఫర్ చేయించుకుంటే సరి"

"హు. (ప్రస్తుతంనే ఉంటోంది కూడా అంతే దూరం—" ని(స్పృహగా చెప్పాడు.

—కె.సిద్దిరాములు (వేగుంట)

(ప్రాధేయపడింది.

వేడుకుంది. దీనాతిదీనంగా (ప్రార్థించుకుంది.

వాళ్ళ కాళ్ళు పట్టుకుంది.

ఏడ్చింది — మొత్తుకుంది.

కానీ లాభం లేకపోయింది.

అంతమందీ చూస్తుండగానే — దారుణాతి దారుణంగా — హీనంగా, హేయంగా—

ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు ముగ్గురూ ఆమెని...

సభ్య (ప్రపంచం సిగ్గుపడేలా—

వాళ్ళని కన్నతల్లి సయితం — వీళ్ళకి చావెందుకు రాలేదురా భగవంతుడా అని రోదించేలా—

ఆ హేయం జరిగిపోయింది.

ఏదో స్టేషన్లో (ట్రెయిన్ ఆగింది.

వాళ్ళు విజయగర్వంతో — వికటాట్టహాసంలో దిగి వెళ్లిపోయారు.

వాళ్ళు వెళ్ళాక — కంపార్ట్మెంట్లో అందరికీ కొద్దికొద్దిగా చలనమొచ్చింది.

కొనవూపిరితో వున్న రమ్య మీద — ఆ యువకుడే మీద నీళ్లు జల్లి స్పృహ వచ్చేలా చేసారు.

ఎవరో చీరతీసి రమ్య మీద కప్పారు.

రమ్య సీట్కి ఆనుకుని కూర్చుంది — ఓపిక చేసుకుని. శూన్యంలోకి చూస్తూండిపోయింది.

"అమ్మాయ్! పోలీస్ రిపోర్టిద్దాం పద! వాళ్ళు లోకల్ గూండాలే అయ్యుంటారు—" ఇందాక సీట్లో పడుకున్నావిడ భర్త చెప్పాడు.

అక్కడ అందరి హృదయాలూ (ద్రవించిపోతున్నాయ్!

అంతటి అరాచకానికి — రాక్షసత్వానికి — సాక్షులుగా మిగిలినందుకు వాళ్ళంతా సిగ్గులో చితికిపోతున్నారు.

రమ్య మాట్లాడలేదు. కళ్ళు మూసుకుంది.

"మేమంతా వచ్చి శెబ్తాం తల్లీ" — పల్లెటూరి స్త్రీలు ఆసరాగా అన్నారు.

రమ్య కళ్ళ ముందర ఆ దృశ్యం మెదిలింది.

పోలీసులు – న్యూస్ పేపర్లూ – హడావిడీ—

"అసెంబ్లీకయినా ఈడుద్దాం మేడమ్! మీరు వూరుకోవద్దు" — ఆ యువకుడు చెప్పాడు.

ఆ గొడవ ఎక్కడిదాకా వెడ్తుందో రమ్యకి తేలిగ్గానే అర్థమయ్యింది. ఆమె ఆలోచించసాగింది.

తను పబ్లిక్ ఫిగరైపోతుంది.

ఎక్కడికెళ్ళినా — అదుగో — అదుగో — అంటూ అంతా తనని చూపిస్తారు.

ఒకసారి జరిగిపోయింది కదా — ఇంకోసారయితే ఏం అంటారు రోడ్డు మీద కన్పించిన (ప్రతి మగాడూ!

హేళన — అవహేళన — అవమానం!

ఆడదానికి గాయమయితే దానిని మాననివ్వరు.

ఎద్దు పుండు కాకికి ముద్దా?

ఈ లోకులు — కాకులు!

తనని మాటల్తో — సైగల్తో చి(త్రవధ చేస్తారు.

మెంటల్ టార్చర్!

చిన్నప్పట్నుంచీ తనకు సంబంధించి — ఏ సంఘటన జరిగినా అందులో తన ప్రమేయం ఏమీ లేకపోయినా (ప్రతిసారీ తనకే పనిష్మెంట్... ఇష్టంబట్టం ఆమెకి వరుసగా గుర్తొచ్చింది.

కుటుంబ పరువు పోతుంది.

ఆ దుర్మార్గులకి శిక్ష పడ్తుందా అన్నది (ప్రశ్నే!

అయినా...

తనక్కావల్సింది తన లైఫ్కి సెక్యూరిటీ భ(ద్రత — గౌరవం!

అంతేగానీ — వాళ్ళకి శిక్ష కాదు.

శిక్ష పడినంత మా(త్రాన తనకి జరిగిన నష్టం భర్తీ అవ్వదు—

వూహూ! అక్కర్లేదు.

తను గుంపులో కల్సిపోయి — గుంపులో ఒకదానిగా (బతికేయాలి. అంతేగానీ

గుంపులోంచి వేరుబడి – వెలివేయబడి – 'ఆడ్'గా తను (బతకలేదు.

తనకి వయస్సొచ్చినప్పట్నుంచీ — చూస్తోంది — సడెన్గా మగాడు — ఒంటరిగా అవ్వనీ — గుంపులో అవ్వనీ — ఎదురుబడితే చాలు — తన కాళ్ళూచేతుల్లూ వణికిపోయేవి.

ఏదయితే జరుగుతుందేమోనని వొదిగొదిగి భయం భయంగా (బతుకుతూ వచ్చిందో అదే జరిగిపోయింది.

దాన్ని నలుగురికీ చెప్పుకోవటం వల్ల ఇంకేమీ మిగలదు.

"మీరు ఆలోచించద్దు మేడమ్!

చిన్న గొలుసు పోతేనే పోలీసు రిపోర్ట్ ఇస్తాం కదా! మీరు వూరుకోవద్దు" ఎవరో ఏదో చెబ్తానే వున్నారు.

'అవున్నిజమే—

గొలుసు పోయిందంటే ఆనవాలడుగుతారు—


చెప్పొచ్చు! — ఎలా జరిగిందో—

కానీ పోయింది మానమయినపుడు...

ఎలా — ఎలా చెప్పటం?'

ఆమె అందరికీ చేతులు జోడించి కంపార్ట్మెంట్లోంచి దిగింది.

*






గోయిందా

హీరో గోవింద ఈ మధ్య విలన్లా (ప్రవర్తిస్తున్నాట్ట.

కాల్షీట్స్ ఎలాగూ ఇవ్వడంలేదు. కనీసం తను ఇచ్చిన అడ్వాన్సు సొమ్మయినా తిరిగివ్వమని పర్వేష్సిప్పీ అనే నిర్మాత గోవింద ఇంటిముందు పడిగాపులు పడుతున్నాట్ట.

ఇలాగే ఓ బట్టల కొట్టాయన గోవిందకి 40 వేల రూపాయల బట్టలిమ్మి ఆ బిల్లు మొత్తం కోసం బొట్లు లంటాలు పడుతున్నాట్ట.

అతని సమస్యలు అతనికుండమ్మ. అందుకుని ఇమేజ్ దెబ్బతినేలా (ప్రవర్తించడం హీరోకి మంచిది కాదని సినీ జనాలే కాదు ఎవరైనా అంటారు!

—బి. పద్మజ